అన్ని రంగాల్లో ముందుండాలి..

- ప్రపంచ ఆదివాసీ దినోత్సవాల్లో వక్తలు
- గ్రామాల్లో ప్రదర్శనలు, ర్యాలీలు
- జెండా ఎగురవేసిన ఆదివాసీ నాయకులు

అడవితో మమేకమై, ప్రకృతిని ప్రేమిస్తూ, వన్యప్రాణులను లాలిస్తూ అడవి తల్లి ఒడిలోనే ఒదిగిపోయే గిరిపుత్రులు ఆదివాసీలు అని పలువురు వక్తలు అన్నారు. శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు నిర్వహించారు. ఆదివాసీ నేతల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించారు. పలుచోట్ల జెండా ఎగురవేశారు. ఆదివాసీలు అన్ని రంగాల్లో ముందుండాలని, వారికి చెందాల్సిన హక్కుల కోసం పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు.

-సాక్షి నెట్‌వర్క్


మణుగూరుటౌన్: కొమరంభీం విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు, నాయకులు


అశ్వారావుపేటరూరల్: ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


దుమ్ముగూడెం: లక్ష్మీనగరం గ్రామంలో జెండా ఎగురవేస్తున్న సీఐ అశోక్


దమ్మపేట: నినాదాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా, తాటి, ఆదివాసీ నాయకులు


భద్రాచలంటౌన్: నివాళులర్పిస్తున్న నాయకులు


బూర్గంపాడు: నివాళులర్పిస్తున్న నాయకులు


చండ్రుగొండ: జెండా ఆవిష్కరిస్తున్న ఆదివాసీలు


ములకలపల్లి: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు


చర్ల: కొమరంభీం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న పాదెం వీరయ్య, నాయకులు


చర్ల: నృత్యం చేస్తున్న ఆదివాసీ కళాకారులు


కరకగూడెం: గిరిజన వేషధారణంలో ఓ చిన్నారి


కరకగూడెం: నివాళులర్పిస్తున్న రేగా కాంతారావు


గుండాల: జెండా ఎగురవేస్తున్న గుమ్మడి నర్సయ్య


మణుగూరురూరల్: మాట్లాడుతున్న లింగయ్యదొర

క్లుప్తంగా

పెన్షన్ల పెంపుపై మౌనం వీడాలి


మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

అశ్వారావుపేటరూరల్: దివ్యాంగులు, ఆసరా పెన్షన్‌దారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే పింఛన్ పెంచాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ డిమాండ్ చేశారు. శనివారం ఆయన అశ్వారావుపేటలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి రింగ్‌రోడ్ సెంటర్ వరకు కాలినడకన వచ్చారు. ఆ తర్వాత స్థానిక రింగ్ రోడ్ సెంటర్లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన పెన్షన్‌దారుల సభలో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీలు, అభివృద్ధి పేరుతో వేల కోట్లు ఖర్చు పెడుతోందని, కానీ కాళ్లు, కళ్లు, చేతులు సరిగ్గాలేని దివ్యాంగులకు, వయస్సు మీద పడిన వయోవృద్ధులకు, భర్త లేకుండా బిడ్డలను పోషించే శక్తిలేని వితంతు మహిళలకు పెన్షన్లు పెంచి ఇవ్వకుండా అన్యాయం చేస్తోందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తన తప్పు తెలుసుకొని ఈ నెల 13వ తేదీలోపు ఎమ్మార్పీఎస్ చేస్తున్న 15 డిమాండ్‌లను తీర్చాలని, లేనిపక్షంలో ఇదే రోజున హైదరాబాద్‌లో లక్షలాది మందితో నిర్వహించే మహాగర్జన మహాసభతో ప్రభుత్వాన్ని కూల్చేస్తామని హెచ్చరించారు. పేద వర్గాల పెన్షన్‌లు పెంచమని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయకుండా ప్రతిపక్ష, విపక్ష పార్టీలు సైతం మౌనం పాటిస్తున్నాయని, ఆయా పార్టీలు మౌనం వీడి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని కోరారు. అనంతరం కృష్ణమాదిగను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు కోలేటి ఫకీరయ్య, కలపాల శ్రీనివాసరావు, జుజ్జురపు శ్రీరామ్మూర్తి, జె.రాంబాబు, హరి పాల్గొన్నారు.

మండలంలో వర్షం..

కరకగూడెం: వేసవి కాలం ముగిసి వర్షాకాలం ప్రారంభమైనా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.శనివారం మధ్యాహ్నం మండలంలో భారీ వర్షం కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. పొలాల్లో మొలకెత్తిన పంటలకు జీవం పోసినట్లయిందని తెలిపారు.

సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్‌లో చేరికలు


పార్టీలో చేరినవారితో గుమ్మడి నర్సయ్య

గుండాల: సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలను చూసి ఆకర్షితులై మండలం నుంచి పలువురు తమ పార్టీలో చేరినట్లు ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు. మండలంలోని పోతిరెడ్డిగూడెం, మటన్‌లంక గ్రామాల నుంచి ఊకె బాబు, కుంజా కృష్ణ శనివారం మాస్‌లైన్ పార్టీలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యతో పాటు ఆ పార్టీ జిల్లా నాయకులు మాచర్ల సత్యం, ఈసం శంకర్, వాంకుడోత్ అజయ్, పార్టీ మండల కార్యదర్శి కొమరం శాంతయ్య చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ప్రజాపంథా.. మారిన పరిస్థితులకు అనుగుణంగా తన పంథాను మార్చుకొని భారతదేశాన్ని పెట్టుబడిదారీ దేశంగా గుర్తించి, వర్గ పోరాటాలను ఉధృతం చేస్తున్న క్రమంలో దేశంలోనే అనేక మంది విప్లవకారులు తమ వైపు ఆలోచిస్తున్నారని తెలిపారు. ఊకె బాబు, కుంజా కృష్ణ చేరిక మండలంలోని పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని తెలిపారు. వీరే కాకుండా మండలంలోని అనేక గ్రామాల ప్రజలు ప్రజాపంథా ఎంచుకున్న మార్గం సరైందని భావించి, భవిష్యత్‌లో పార్టీలో చేరడానికి సిద్ధమవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ప్రశ్నించే గొంతుకలను నొక్కివేస్తూ, విప్లవకారులపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపుతోందని ధ్వజమెత్తారు. ఇందిరాగాంధీ లాంటి వారు ఎమర్జెన్సీని పెట్టి విప్లవకారులను అణిచివేయడానికి పగటికలలు కని విఫలమయ్యారని, బీజేపీ ప్రభుత్వం కూడా అదే పరిస్థితిని భవిష్యత్‌లో ఎదుర్కొంటుందని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు తెల్లం రాజు, కోడూరి జగన్, ఈసం చంద్రయ్య, బొర్ర వెంకన్న, పూనెం లక్ష్మయ్య, పూనెం మంగయ్య, ఈసం కృష్ణ, సనప కుమార్, వూకె శ్రావణ్, మోకాళ్ల ఆజాద్, పూనెం ప్రభాకర్, పూనెం మోహన్ రావు, లక్ష్మీనారాయణ, అరేం రమేష్, మోకాళ్ల పోతయ్య, ఊకే వెంకన్న, ఈసం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పద భూముల్లో జెండా ఆవిష్కరణ


జెండా ఆవిష్కరిస్తున్న గిరిజనులు

అశ్వారావుపేటరూరల్: కొన్నేళ్లుగా ఆదివాసీలు, ప్రభుత్వ శాఖల మధ్య వివాదం నెలకొన్న భూముల్లో శనివారం ఆదివాసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. మండలంలోని రామన్నగూడెం రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్లు 30, 36, 39లలో సుమారు 567 ఎకరాల భూముల్లో అటవీ, ఎఫ్‌డీసీ సంస్థ ఆధ్వర్యంలో టేకు, వెదురు ప్లాంటేషన్లు నిర్వహిస్తున్నాయి. ఈ భూములు తమవేనని, ఈ భూములపై పూర్వ పట్టాలు కలిగి ఉన్నామని స్థానిక ఆదివాసీలు పోరాడుతున్నారు. ఈ భూములను తమకు అప్పగించాలని వారంతా డిమాండ్ చేస్తుండగా, ఈ క్రమంలోనే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఈ వివాదాస్పద భూముల్లో జరిపి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మడకం నాగేశ్వరరావు, మడకం స్వరూప, కొర్సా వెంకన్నబాబు, శ్రీను, చిన్నబాబు, మాడి సీతారాముడు, విజయకుమారి, సత్యవతి, నారం రాజాకుమారి పాల్గొన్నారు.

పాఠశాలలో ఆదివాసీ దినోత్సవం

మణుగూరురూరల్: మండలంలోని ముత్యాలమ్మనగర్‌లోని ఎక్స్‌లెంట్ స్టార్ హైస్కూల్‌లో శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు ఆదివాసీల వేషధారణల్లో అలరించారు. విద్యాసంస్థల చైర్మన్ ఎండీ యూసుఫ్ షరీఫ్ పాల్గొన్నారు.


ఆదివాసీల వేషధారణలో విద్యార్థినులు

వైభవంగా సుదర్శన హోమం


చండ్రుగొండ: హోమం జరిపిస్తున్న పూజారులు

అన్నపురెడ్డిపల్లి(చండ్రుగొండ): అన్నపురెడ్డిపల్లిలోని శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో శనివారం సుదర్శన హోమం జరిపించారు. శ్రావణమాసంలో స్వామివారి పుట్టినరోజు రావడంతోపాటు పర్వదినం కావడంతో సుదర్శనహోమంతోపాటు కల్యాణం నిర్వహించారు. దేవస్థానం ప్రధాన పూజారి ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారి క్రతువు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

వైభవంగా నరసింహస్వామి కల్యాణం


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

దమ్మపేట: మండలంలోని గొర్రెగుట్ట గ్రామంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయంలో వేకువజాము నుంచే స్వామివారికి అర్చన, అభిషేకం నిర్వహించారు. స్వామి వారి కల్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్ఛారణ నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

విద్యార్థులకు అన్నదానం

మణుగూరురూరల్: సినీనటుడు మహేశ్‌బాబు జన్మదినం సందర్భంగా సీటైప్ ప్రాంతంలోని శ్రీవిద్యాభ్యాస (బాలవెలుగు) పాఠశాలలోని విద్యార్థులకు శనివారం అన్నదానం చేశారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రక్తదానం చేశారు. కార్యక్రమంలో వెంకట నాగేశ్వరరావు, యలగల రంగారావు, ఎస్‌వీ నాయుడు, కుడిపూడి శ్రీనివాసరావు, జానపాటి వేణు, గోపి, ప్రదీప్, సర్వేశ్, కాజా, వినయ్, సురేశ్, ఆదిత్య, రవి, నిశాంత్, పగిడిపల్లి వెంకటేశ్, వర్షిత్, సాత్విక్, పవన్, ప్రవీణ్, ముత్యాలు, రవీందర్, కాజా, సాయి తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

శిథిలావస్థలో అంగన్‌వాడీ కేంద్రం


ఊడిపోయిన అంగన్‌వాడీ భవనం పెచ్చులు

అశ్వాపురం: మండలంలోని మల్లెలమడుగు గ్రామ పంచాయతీలోని సవళ్లగూడెం-1 అంగన్‌వాడీ కేంద్రం భవనం శిథిలావస్థకు చేరి భవనం పైకప్పు పెచ్చులు ఊడుతూ గోడలు బీటలువారుతూ శిథిలావస్థకు చేరింది. పైకప్పు పెచ్చులు ఊడిపడుతున్నాయి. కేంద్రంలో చిన్నారులు ఉన్నప్పుడు పెచ్చులు పడితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు, ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీ కేంద్రం భవనానికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని స్థానికులు, చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు.


దెబ్బతిన్న తలుపుల పైగోడ

మంత్రి పొంగులేటి పర్యటన

దమ్మపేట: మండలంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శనివారం పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇరిగేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్‌తో కలిసి దమ్మపేటలోని ఓ వివాహ కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మందలపల్లి గ్రామంలో కాంగ్రెస్ యువ నాయకుడు సాయిల నర్సి తండ్రి వెంకటేశ్వరరావు ఇటీవల మృతి చెందగా, ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. దమ్మపేట పరిధిలోని మల్లారం కాలనీలో రోడ్డు ప్రమాదంలో గాయపడి, చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న జిజ్జారపు ప్రతాప్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోటగిరి సత్యంబాబు, రావు గంగాధరరావు, చిన్నశెట్టి యుగంధర్, పర్వతనేని ప్రసాద్, బత్తుల అంజి, కక్కిరాల రమేష్, ముళ్లపూడి వెంకటేశ్వరరావు, యర్రగొర్ల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

పోగొట్టుకున్న పర్సు తిరిగి అందజేత


లారీడ్రైవర్ కృష్ణకు పర్సు అందిస్తున్న హోంగార్డు కల్యాణ్

మణుగూరురూరల్: మండలంలోని మణుగూరు ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ కోర్టులో మధిర మండలం ఖమ్మంపాడు గ్రామానికి చెందిన లారీడ్రైవర్ సపవతి కృష్ణ పర్సు పోగొట్టుకున్నాడు. కోర్టులో విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డ్ కల్యాణ్‌కు పర్సు దొరికింది. ఆయన బాధితుడు కృష్ణకు సమాచారం అందించి.. శనివారం కోర్ట్ మెజిస్ట్రేట్ కంభపు సూరిరెడ్డి సమక్షంలో కృష్ణకు తిరిగి అందజేశారు. అనంతరం హోంగార్డ్ కృష్ణను మెజిస్ట్రేట్ సూరిరెడ్డి అభినందించారు.

ఘనంగా రక్షాబంధన్

అనుబంధానికి ప్రతీక అయిన రక్షాబంధన్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సోదరులకు సోదరీమణులు రాఖీ కట్టారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చి ఆడబిడ్డలు రాఖీ కట్టి తమ అనుబంధాన్ని చాటుకున్నారు. ఉదయం నుంచే రాఖీ స్టాళ్లు, మిఠాయిల దుకాణాలు కిటకిటలాడాయి. కాగా, ప్రజాప్రతినిధులు, నాయకులకు పలువురు రాఖీలు కట్టారు.

-సాక్షి నెట్‌వర్క్


మణుగూరుటౌన్: ఎమ్మెల్యేకు రాఖీ కడుతున్న సోదరి


కరకగూడెం: సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి


బూర్గంపాడు: సోదరుడికి రాఖీలు కడుతున్న అక్కలు


చండ్రుగొండలో.. దుమ్ముగూడెంలో..


భద్రాచలంఅర్బన్: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..


అశ్వారావుపేటరూరల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

సెల్ఫీ విత్ రాఖీకి స్పందన


దమ్మపేట: రాఖీ కడుతున్న సోదరీమణులు


అశ్వాపురం: బ్రహ్మయ్యకు రాఖీ కడుతున్న సుజాత